RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 58 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 4 డిసెంబర్ 2024

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



చండీఘడ్, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు.

మిగతా 2లో



## కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై చర్చ

# సమీకృత పర్యాటక, స్పోర్ట్స్ పాలసీ

- ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ
- ఐటి,గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీకి ఆమోదం
- టెక్స్‌టైల్ అపరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ ఆమోదం
- రాజధాని నిర్మాణానికి వేగంగా చర్యలు
- ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

మిగతా 2లో

అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై కేబినెట్ భేటీలో మంత్రివర్గం కీలకంగా చర్చించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమీకృత పర్యాటక పాలసీ 2024-29తో పాటు 2024 నుంచి 2029 స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ మారిటైమ్ పాలసీకి, ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.

# బలహీనపడినా వెనక్కి తగ్గని తుపాను..

## మరో మూడు రోజులపాటు వానలు!



2లో

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు

# మధ్యాహ్న భోజనం...

- మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం
- మధ్యాహ్న భోజనం పథకం వల్ల డ్రాపౌట్స్ తగ్గుతాయని వెల్లడి
- ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్



అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరు శాతం, విద్యాప్రమాణాల మెరుగుదల కోసం మంత్రి నారా లోకేశ్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ... పదో తరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం కల్పించడం ద్వారా డ్రాపౌట్స్ ను కొంతమేర తగ్గించే అవకాశం ఉందని చెప్పారు. ఇంటర్మీడియట్ లో వెనుకబడిన విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంక్ అందించాలని సూచించారు. సంకల్ప్ ద్వారా చేపట్టిన ఇంటర్ విద్యార్థుల ఎసెస్ మెంట్ ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ఆయా కళాశాల లెక్చరర్లు, సిబ్బందిని కేర్ టేకర్స్ గా నియమించాలని నిర్ణయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బాగా దెబ్బతిన్న చోట్ల మరమ్మతులు చేపట్టాలని మంత్రి సూచించారు.

మిగతా 2లో

# ఏపీ వక్ఫ్ బోర్డు రద్దు ఆదేశాలు జారీ చేసిన సర్కార్.!

- -మైనారిటీ సంక్షేమ శాఖ జీవో-47 ఉపసంహరణ.
- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసమేనని పేర్కొన్న ప్రభుత్వం
- త్వరలో కొత్త బోర్డు ఏర్పాటు జరుగుతుందన్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్



2లో

## అమరావతి పనులకు

# మళ్లీ టెండర్లు...

- అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామన్న మంత్రి నారాయణ
- కమిటీ నివేదిక మేరకు పాత టెండర్లు రద్దు డిసెంబరు చివరి నాటికి కొత్త టెండర్లు పిలుస్తామని వివరణ
- జనవరి నుంచి పనులు ప్రారంభం!
- మూడేళ్లలో అమరావతి పూర్తయ్యేలా కార్యాచరణ



అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక మేరకు టెండర్లు రద్దు చేసి, మళ్లీ పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. రూ.11,471 కోట్లతో అమరావతిలో పనులు చేపట్టాలని నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

మిగతాది 2లో...

# ఇంత అలసత్వమా?

## జల్ జీవన్ మిషన్ ఆలస్యం కావడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి



అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిసింది. పలు రంగాల్లో ప్రభుత్వ విధానాలకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ, టెక్స్ టైల్స్ గార్మెంట్ పాలసీ, ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ (4.0)లకు రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. అంతేకాదు... పులివెందుల, ఉద్ధానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను క్యాబినెట్ ఆమోదించింది. హెూమియోపతి, ఆయుర్వేద ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు కూడా నేటి సమావేశంలో ఆమోదం లభించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలు, ఇంటిగ్రేటెడ్ టూరిజం పాలసీ, క్రీడా విధానంలో మార్పులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ భేటీలో బియ్యం అక్రమ రవాణా అంశం కూడా చర్చించారు. ప్రభుత్వానికి ఈ మాఫియా సవాల్ గా మారిందని, దీనికి అడ్డుకట్ట వేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారుమిగతాది 2లో...

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ పై సస్పెన్షన్ వేటు

- రూ.1 కోటి మేర దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు
- విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విజిలెన్స్ విభాగం
- నివేదిక ఆధారంగా సంజయ్ ని సస్పెండ్ చేసిన కూటమి ప్రభుత్వం
- హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు

అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
గత ప్రభుత్వ హయాంలో సీఐడీని రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకున్నట్టు ఆరోపణలు రావడం తెలిసిందే. ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించారు. ఇప్పుడాయనపై సస్పెన్షన్ వేటు పడింది. అయితే, అవినీతి చర్యల కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.
సంజయ్ ఇంతకుముదు ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా పనిచేశారు.మిగతాది 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం...

(మొదటి పేజి తరువాయి)
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ 7న నిర్వహించే మెగా పేరెంట్-టీచర్ సమావేశాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి లోకేశ్ సూచించారు. మంత్రులు, శాసనసభ్యులు వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనే మెగా పీటీఎం సమావేశాలకు హాజరు కావాలని అన్నారు. ఎటువంటి పార్టీ జెండాలు, హంగు, ఆర్భాటాలకు పోవద్దని స్పష్టంచేశారు. బాపట్ల ప్రభుత్వ హైస్కూలులో నిర్వహించే మెగా పీటీఎం నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు తాను కూడా హాజరుకానున్ననట్లు లోకేశ్ చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదల, మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని సమావేశంలో నిర్వహించారు. ఇందుకోసం 18 అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే పాఠ్యాంశాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిన్నతనం నుంచే బాలలు, బాలికలు సమానమేనన్న భావన కలిగించేలా లింగ సమానత్వం, సివిక్ సెన్స్ పై అవగాహన పెంచాలని తెలిపారు. విద్యార్థులకు జపనీస్ మోడల్ లైఫ్ స్కిల్స్ ను అలవర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యకు గొడ్డలిపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలని, ఈ సమావేశాలకు స్కూలు మేనేజ్ మెంట్ కమిటీలను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. స్కూలు మైదానాలను జాబ్ మేళాలకు మినహా ఎటువంటి కార్యకలాపాల నిర్వహణకు అనుమతి ఇవ్వరాదని మంత్రి స్పష్టంచేశారు.

# సమీకృత పర్యాటక, స్పోర్ట్స్ పాలసీ

(మొదటి పేజి తరువాయి)
ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు, పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని డిసెంబరు 15ను ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహించడానికి ఆమోదం తెలిపారు. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు సైతం చంద్రబాబు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ మంత్రివర్గ సమావేశంలో అదానీ పవర్ వ్యవహారంపై కీలకంగా చర్చ జరిగింది. వైసీపీ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో సెకీతో ఒప్పందంపై ఇటీవల ఆరోపణలు రావడం తెలిసిందే. సెకీ ఒప్పందంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు. అదానీ పవర్‌పై నిర్ణయం తీసుకునే వరకు పవర్ సప్లై అగ్రిమెంట్‌ని పెండింగ్‌లో పెట్టాలని మంత్రివర్గం భావిస్తోంది. అదానీతో గత ప్రభుత్వం విద్యుత్ ఒప్పందం కారణంగా రూ. 1750 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. ఏపీ కేబినెట్‌లో ఈ విషయాలను సహచర మంత్రులకు చంద్రబాబు వివరించారు. విద్యుత్ ధరలు తగ్గించకపోతే ఒప్పందాన్ని రద్దు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. పెనాల్టీ చెల్లించడమే ఉత్తమమని మంత్రివర్గం భావిస్తోంది. అదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకుంటే రూ. 2100 కోట్లు పెనాల్టీగా చెల్లించాల్సి ఉంటుందని కీలకంగా చర్చించారు. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం అయింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కేబినెట్‌లో కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు సమావేశం సాగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వెల్లడించారు. 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీ 2024-29కి ఆమోదం తెలిపాం. 2047లో భాగంగా ఒక కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు ఈ పాలసీ ఉపయోగపడుతుంది. ప్రభుత్వం కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్ వర్కింగ్ స్పేస్‌లు క్రియేట్ చేయాలని నిర్ణయం. వర్క్ ఫ్రం హోంకు ఈ విధానం ఎంతో ఉపయోగపడనుంది. ఇలా స్పేస్‌లు డెవలప్ చేసే వారికి ఇన్సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల వ్యాపారాలతో పాటు ఐటీ కంపెనీలు అవే భవనాల్లో ఉండాలనే కోవర్కింగ్ స్పేస్ పనిచేస్తుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. వందమందికి వర్కింగ్ స్పేస్ ఏర్పాటు చేస్తే ఒక్కొక్కరికి రూ. 2వేలు చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఏపీ టెక్స్‌టైల్ అపరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ 2024-29కి క్యాబినెట్‌లో ఆమోదం పొందింది. రూ.10 వేల కోట్లు పెట్టుబడులు ఈ రంగంలో రావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. చేనేత కార్మికులకు, పద్మశాలీలకు ఈ పాలసీ వల్ల ఎంతో ఉపయుక్తం అవుతుంది.ఈ పాలసీలో రాయితీలు పెద్ద ఎత్తున రాయితీ ఇస్తాం, పీపీపీ మోడ్‌లో అయిదు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు ఈ పాలసీ లక్ష్యం.ఏపీ మారిటైమ్ పాలసీకి క్యాబినెట్‌లో ఆమోదం. మూడు తాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం అవ్వడం వల్ల జీవో 62 ద్వారా ప్రైజ్ ఎ÷-జడెస్ట్‌మెంట్ చేయబోతున్నాం. ఉద్దానం తాగునీటి వసతి పులివెందుల, కర్నూలులో డోన్ నియోజకవర్గాలకు పదిన్నర లక్షల మందికి తాగునీటి సమస్య తీర్చడానికి నిర్ణయం. దీనిలో ఒకటి మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గం కాగా మరొకటి మాజీ ఆర్థిక మంత్రి నియోజకవర్గం. పీఎంఏవై అర్బన్ , పీఎంఏవై గ్రామీణ్ పథకాల ద్వారా కేటాయించిన గృహాలు కొనసాగించి నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం. పీఎంఏవై అర్బన్ , పీఎంఏవై గ్రామీణ్ పథకాల ద్వారా కేటాయించిన గృహాలు కొనసాగించి నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం. పర్యటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వడం ద్వారా కొత్త ఉద్యోగాలు కల్పన సాధ్యం అవుతుంది. రాజధాని అమరావతిని ఎలక్ట్రికల్ మొబిలిటీ నగరంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం. రియల్ టైం గవర్నెన్స్‌ను తెచ్చి అప్పట్లో పాలనలో చంద్రబాబు రిఫార్మ్స్ తెచ్చారు. దీనికి సంబంధించి ఆర్టీజీ 4.0 అమలుకు ప్రతిపాదన. వాట్సాప్ ద్వారానే అన్ని రకాల సర్టిఫికెట్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. అమరావతి రాజధాని పనులను కొంత మేరకు గత టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేశామని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆటలు ఆడి రాజధాని పనులను నిలిపేసిందని మండిపడ్డారు. ఆ పనులు ఆగిపోయినా ఏజెంట్లను అలాగే ఉంచారని.. వారి మిషనరీ ఇక్కడే ఉండిపోయిందని చెప్పారు. అప్పట్లో ఇచ్చిన టెండర్ల రేటుకు ఇప్పుడు చేయలేమని కాంట్రాక్టర్లు అంటున్నారని.. దీంతో సీఈలతో కమిటీ వేసి క్యాబినెట్‌లో అప్రూవ్ చేశామని గుర్తుచేశారు. 'అమరావతి రాజధానిలో ట్రంక్ రోడ్డు, లే అవుట్ రోడ్లతో పాటు చాలా పనులను చేశారు. రూ.11, 471 కోట్ల పనులకు అథారిటీలో ఆమోదం రాగా ఇవాళ క్యాబినెట్‌లో కూడా చెప్పి ఆమోదం పొందేలా చేశాం. అమరావతిలో పనులు చేయకపోగా ఉన్న రోడ్లను, ఏసీలు, డోర్‌లను తీసుకువెళ్లారు ఈ నష్టం రూ.286.78 కోట్లుగా అంచనా వేశారు. జీఎస్టీ ఇప్పుడు టెండర్లు పిలవడం వల్ల రూ.452.35 లక్షలు పెరిగింది. 360 కిలో మీటర్ల ట్రంక్ రడ్లుకు ఎస్టిమేషన్ రూ.460 కోట్లు పెరిగాయి. 1200 కిలో మీటర్లు లే అవుట్ రోడ్లు, 3600 అపార్ట్‌మెంట్లు అందులో మేజర్ వర్క్ అయిపోయింది. అడ్మినిస్ట్రేటివ్ టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు ఈ నెలాఖరులోగా టెండర్లు పిలిచి పనులను పూర్తిచేస్తాం. అప్పట్లో రూ. 41 వేల కోట్లు బడ్జెట్‌గా వేస్తే ఇప్పుడు 30శాతం పెరగనుందని మంత్రి నారాయణ తెలిపారు.

# బలహీనపడినా వెనక్కి తగ్గని తుపాను..

## మరో మూడు రోజులపాటు వానలు!

అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
గత వారం రోజులుగా దడ పెట్టిస్తున్న ఫెంగల్ తుపాను ఎట్టకేలకు శాంతించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి వద్ద తీరం దాటింది. అయినా దీని ప్రభావం 6 గంటలకు పైగా భీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. ప్రస్తుతం ఇది పుదుచ్చేరి సమీపంలోని కడలూరుకు 30 కిలోమీటర్లు, విల్లుపురానికి 40 కిలోమీటర్లు, చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. సోమవారం రాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారనుంది. ఆ తర్వాత అల్పపీడనంగా మారి నిర్వీర్యం అవుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఫెంగల్ తుపాను ప్రభావంతో ఏపీలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. చిత్తూరు, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిశాయి. కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. గడచిన 24 గంటల్లో తిరుపతి జిల్లా పుత్తూరులో అత్యధికంగా 18.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అదే జిల్లాలోని రాచలపాలెంలో 15.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా



కాట్రేనికోనలో 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంలో తిరుపతి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఇక్కడ గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. సత్యవేడు, గూడూరు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తిరుపతిలో మామిడి కాలువ, పాముల కాలువ, కార్వేటి కాలువ, ఈదులకాలువ, సున్నపు కాలువలతో సహా 21 కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వర్షం ప్రభావంతో 116 ఆర్టీసీ సర్వీసులు, గ్రామీణ ప్రాంతాలకు 21 ఆర్టీసీ సర్వీసులు నిలుపుదల చేశారు. మరోవైపు చెన్నైలో ఇంకా తీవ్రంగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. దీంతో నెల్లూరు, తిరుపతి, చిత్తూరు ప్రాంతాల నుంచి చెన్నైకి వెళ్లే పలు బస్సులను రద్దు చేశారు. ఇక సోమవారం కూడా రాష్ట్రంలో పలు చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. కృష్ణా జిల్లాలో ఆదివారం కూడా వర్షాలు కురిశాయి. 19,500 ఎకరాల్లో వరి నీటపాలైంది. కోతలు పూర్తయిన చోట్ల ధాన్యాన్ని రోడ్లపై రాశులు పోయగా.. అదీ తడిసిపోయింది. పలు జిల్లాల్లో కంది, మిరప వంటి పంటలు పూత దశలో ఉండటంతో గాలులకు రాలిపోయింది. అకాల వర్షాల వల్ల పంటలు తెగుళ్ల బారిన పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విజయనగరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కోతకు వచ్చిన వరి, రాగి, మొక్కజొన్న పంటలు వానలకు దెబ్బ తిన్నాయి. శ్రీకాకుళంలో చెదురుమదురు జల్లులు పడ్డాయి. తిరుమలలోని రెండో ఘాట్ రోడ్‌లో కొండ చరియలు విరిగిపడ్డాయి. సకాలంలో టీటీడీ సిబ్బంది స్పందించి వాటిని తొలగించింది. ఘాట్ రోడ్లపై దట్టమైన పొగమంచు కమ్మడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వర్షానికి తోడు చలి తీవ్రత పెరగడంతో జనాలు నానాపాట్లు పడుతున్నారు.

# ఇంత అలసత్వమా?

(మొదటి పేజి తరువాయి)
. కాకినాడ పోర్టులో అరబిందో సంస్థ 41 శాతం వాటాను లాగేసుకుందని ఆరోపించారు. ఆస్తులు గుంజుకోవడం వైసీపీ హయాంలో ట్రెండ్ గా మారిందని వ్యాఖ్యానించారు. ఇక, కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ పథకం రాష్ట్రంలో అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుండడం పట్ల చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ వంటి ప్రాధాన్య పథకం ఇంకా డీపీఆర్ స్థాయిని దాటకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, తాగునీటి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కూడా మాట్లాడారు. జల్ జీవన్ మిషన్ ను ఏపీ సద్వినియోగం చేసుకోవడంలేదని ఢిల్లీలో కూడా చెప్పుకుంటున్నారని వెల్లడించారు. అధికారుల ఉదాసీనత వల్లే ఈ పథకం ఆలస్యమవుతోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా ఈ పథకంపై స్పందించారు. ఇది అందరికీ చేరువయ్యే భారీ ప్రాజెక్టు అని... దీన్ని మిషన్ మోడ్ లో ముందుకు తీసుకెళ్లడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని స్పష్టం చేశారు.

# ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి అడవి బిడ్డలకు విద్య అందించండి.

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 03:
నంద్యాల జిల్లా నల్లమల అరణ్యంలోని శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఉన్న చెంచు గూడెంలలో గిరిజన చిన్నారులకు ( అడవి బిడ్డలకు ) ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి వారి చదువులను ప్రోత్సహించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జ్యూయల్ ఆరంను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి కార్యాలయంలో కేంద్ర గిరిజన శాఖ మంత్రిని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో "ఏకలవ్య పాఠశాల"లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఏకలవ్యా పాఠశాలలు గిరిజన ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రవేశపెట్టారని, గిరిజన బిడ్డల విద్య, జీవన నైపుణ్యాల అభివృద్ధిపై ఏకలవ్య పాఠశాలలు దృష్టి సారిస్తాయన్నారు.

# ఏపీ వక్ఫ్ బోర్డు రద్దు ..

## ఆదేశాలు జారీ చేసిన సర్కార్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 03:
ఏపీ వక్ఫ్ బోర్డు విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వం నియమించిన వక్ఫ్ బోర్డును రద్దు చేసింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో జారీ కాబడిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీవోను రద్దు చేస్తూ మైనార్టీ సంక్షేమ శాఖ జీవో-75 జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 21న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. వివిధ రకాల న్యాయపరమైన సమస్యలు తలెత్తిన కారణంగా వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన, వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను జారీ చేసిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగానే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ పై సస్పెన్షన్ వేటు

(మొదటి పేజి తరువాయి)
ఆ సమయంలో రూ.1 కోటి మేర దుర్వినియోగం జరిగిందన్న విషయాన్ని విజిలెన్స్ శాఖ నిర్ధారించింది. పనులు పెద్దగా జరగకుండానే భారీ మొత్తంలో చెల్లింపులు చేసినట్టు గుర్తించింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కలిసి సంజయ్... ఈ మేరకు దుర్వినియోగానికి పాల్పడినట్టు వెల్లడైంది. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై సర్కారు సస్పెన్షన్ వేటు వేసింది. సంజయ్ హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేసింది. దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల పేరిట ఆయన దుర్వినియోగానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలోనే ఆయన తాజాగా సస్పెండ్ అయ్యారు.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

(మొదటి పేజి తరువాయి)
ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# అమరావతి పనులకు మళ్లీ టెండర్లు...

(మొదటి పేజి తరువాయి)
అమరావతిలో నిర్మించిన ఆస్తులకు గత ప్రభుత్వ హయాంలో రూ.286 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రహదారుల ధ్వంసం కారణంగా మరో రూ.150 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా రూ.452 కోట్ల మేర అదనపు జీఎస్టీ భారం పడుతుందని వివరించారు. 014-19 మధ్య మిగిలిన పనుల విలువ రూ.7,391 కోట్లు అని మంత్రి నారాయణ వెల్లడించారు. టెండర్ల ద్వారా పనుల విలువ రూ.2,507 కోట్ల మేర పెరిగిందని... గత ప్రభుత్వం పనులు చేసి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంపై ఈ భారం తగ్గేదని అన్నారు. ఇక, ట్రంక్ రోడ్ల నిర్మాణానికి రూ.461 కోట్ల మేర ధర పెరిగిందని, అమరావతిలో 320 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారులు, 1200 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, 5 పరిపాలనా భవనాలు, 3,600 అపార్ట్ మెంట్లు పూర్తికావాల్సి ఉందని మంత్రి నారాయణ వివరించారు. రాజధానికి సంబంధించి సాంకేతిక, న్యాయపరమైన అంశాలన్నీ పూర్తయ్యాయని, నెలాఖరులో అన్ని టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో పనులన్నీ పూర్తి చేసేలా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రాజధాని పనులకు గతంలో రూ.41 వేల కోట్ల మేర అంచనాలు రూపొందించామని, ఇప్పుడు ఆ పనులకు మరో 30 శాతం మేర అదనంగా ఖర్చవుతుందని అన్నారు.

# నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం..!







**-1000 మంది దివ్యాంగులకు నూతన దుస్తుల పంపిణీ. -కుట్టు మిషన్లు,చక్రాల కుర్చీలు,వినికిడి యంత్రాలు, చంక కర్రల పంపిణీ.**

**-దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు.**

**-ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ.**

**-దీర్ఘకాలిక జబ్బుల దివ్యాంగులకు నెలవారీ మందులు, ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ.**

**-సహకారం అందజేసిన ఐఎంఏ నంద్యాల వైద్యులు, లయన్స్ క్లబ్ నంద్యాల సభ్యులు, పట్టణ ప్రముఖులు.**

**-దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 3:

మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నందు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సహకారంతో భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ ఎం.పీ.వి. రమణయ్యల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1000 మంది దివ్యాంగులు నంద్యాల జిల్లా పలు ప్రాంతాల నుండి, వర్షాలు పడుతున్నప్పటికీ,ఉత్సాహంతో వచ్చి పాల్గొన్నారు.
ఐదు లక్షల రూపాయల విలువ చేసే సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది.
1000 మందికి నూతన దుస్తుల,ఏడు కుట్టు మిషన్లు, చక్రాల కుర్చీలు మూడు,8 వినికిడి యంత్రాలు,15 చంక కర్రలు, 10 మంది దివ్యాంగ విద్యార్థులకు 1500 చొప్పున ఉపకార వేతనాలు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న 12 మంది దివ్యాంగులకు నెలవారి మందులు, నంద్యాల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆరు ప్రత్యేక పాఠశాలల బాలలకు 300 నిత్యావసర వస్తువుల కిట్లు ,10 మందికి ఐఎంఏ ఉచిత ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.ఎం. డి . ఫయాజ్ ,రామకృష్ణ విద్యా సంస్థలు చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలి రెడ్డి,ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్,ప్రముఖ వైద్యులు సహదేవుడు, నాగమణి,నర్మద,మాధవి, అరుణకుమారి,డాక్టర్ రవి కృష్ణ సతీమణి సునంద పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వ మానవ సేవగా భావించాలని, మానవసేవే మాధవ సేవ అని , దివ్యాంగుల పట్ల జాలి పడడం కాకుండా వారు ఆత్మవిశ్వాసంతో స్వశక్తితో పైకి రావడానికి సమాజం తన వంతు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కోరారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గత రెండు దశాబ్దాలకు పైగా నంద్యాల ప్రాంత దివ్యాంగులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అభినందించారు.
దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డి,కోఆర్డినేటర్లు ఎంపీ వి రమణయ్య, రామకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం 365 రోజులు దివ్యాంగులకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడమే కాకుండా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పర్యటన సందర్భంగా పలు ఉపకరణాలు అందజేస్తున్నామని, ప్రతినెలా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే దివ్యాంగులకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందవలసిన సహాయ సహకారాలు అందుకోవడానికి అవసరమైన సలహాలు సూచనలు కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
సేవాకార్యక్రమాలకుసహకరించిన దాతలు: డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, డాక్టర్ మధుసూదనరావు, వెదుర్ల రామచంద్రరావు,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కల్పన, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,భవనాసి వాసు, నాగ మహేష్ ,డాక్టర్ పనీల్, వర్ధన్ శెట్టి రాజారాం, డాక్టర్ నర్మద, లాలి స్వామి, తోట శ్రీనివాస్ ,రామన్న, పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్, సిరిగిరి రమేష్, డాక్టర్ తారకేశ్వర్ రెడ్డి, డాక్టర్ వినోద్, వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, మహేశ్వరరెడ్డి ,డాక్టర్ విజయబాబు, డాక్టర్ పాండురంగారావు, కసెట్టి చంద్రశేఖర్ , కసెట్టి వేణుమాధవ్ ,శ్రీకాంత్, డాక్టర్ హరినాథ్ రెడ్డి ,పబ్బు తులసి కృష్ణ, డాక్టర్ భార్గవరెడ్డి , సిసింద్రీ ఆసుపత్రి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ఉదయానందా ఆసుపత్రి డాక్టర్ భార్గవరెడ్డి, కృష్ణమోహన్, మలేపాటి రాజశేఖర్, స్వామి రెడ్డి ,డాక్టర్ సోమశేఖర్ రెడ్డి,డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ,డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ రఫీ.
రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల సేవలు ప్రశంసనీయమైనవి.
కార్యక్రమ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్ల సేవలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి.

### మధ్యాహ్న భోజన వితరణ

ఓంకార క్షేత్రంలోని శ్రీ కాశి నాయన ఆశ్రమం తరపున దివ్యాంగులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, దాతలకు నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున శాలువా జ్ఞాపికలతో ఆత్మీయ సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రమోహన్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, కూరా ప్రసాద్, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి చలపతి, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు,రామకృష్ణ,వెంకటరావు , హనీఫ్ ఖాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన ఇసుక డిపోను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ డిసెంబర్ 03:
నంద్యాల పట్టణ శివారులోని అయ్యలూరు మెట్ట దగ్గర షేక్ అబ్దుల్ కుదుస్ ఏర్పాటుచేసిన ఇసుక డిపో /స్టాక్ యాడ్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫయాజ్ మాట్లాడుతు



అయ్యలూరు మెట్ట దగ్గర ఇసుక స్టాక్ యాడ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నంద్యాల చుట్టుపక్కల ప్రజలు నంద్యాల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉదయం 6 నుంచి సాయంత్రం 7 వరకు ఇసుక డిపో తెరిచి ఉంటుందని ఒక ఆధార్ కార్డు పై రోజుకు 20 టన్నులు మాత్రమే ఇసుకను కొనుగోలు చేయడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దుఃఖానికి కారణం అవిద్య.!

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**
**-పెరవలిలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**

ఆంధ్ర ప్రగతి మద్దికేర డిసెంబర్ 03:
దుఃఖానికి కారణం అవిద్య అని, ఆ అవిద్యను దూరం చేసి, శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది బ్రహ్మ విద్య అని, అటువంటి బ్రహ్మ విద్య సాంప్రదాయానికి మూలం భారతదేశమని, ఇటువంటి చరిత్ర కలిగిన ఈ దేశంలో పుట్టడం మన పూర్వజన్మ సుకృతమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మద్దికెర మండలం, పెరవలి గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం డాక్టర్ ఎస్. దేవి దయానంద సింగ్ చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. తదనంతరం భజన మండలి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వెంకట రామ వర్మ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమండూరి రంగనాథా చార్యులు, స్థానిక భక్త బృందం సభ్యులు పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి. హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ డిసెంబర్ 03: నంద్యాల మండలంలోని ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వై. వి మురళీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి , నంద్యాల వారు శ్రావణ లక్ష్మి సీడ్స్ నందు పలు రిజిస్టర్ లు మరియు పత్రాలు, కంపెనీల స్టాక్ లను పరిశీలించడం జరిగింది.తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ..
వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చెయ్యాలని, కంపెనీల నుండి వచ్చిన ప్రత్తి విత్తనాలు మరియు తిరిగి కంపెనీకి పంపే ప్రత్తి విత్తనాల నిల్వలను కంపెనీ వారిగా రిజిస్టర్ నిర్వహించాలని,ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు అందరూ ప్రత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థ లను ఈటిపి ప్లాంట్ ద్వారా శుద్ధి చెయ్యాలని తెలియచేశారు.ప్రతీ నెలా శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిలువల రిపోర్ట్ ని కంపెనీల వారీగా మండల వ్యవసాయ అధికారి ,నంద్యాల వారి ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారికి అందచేయాలని సూచించడం జరిగింది అదేవిధంగా విత్తన చట్టం 1966 కి అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణ ప్రజలంతా అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 03:
పెరిగిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేసుకోవాలని, సెకి సంస్థ ద్వారా చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకొని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, నంద్యాల పట్టణంలో బిగిస్తున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇప్పటికే కమర్షియల్ గా ఉన్న రెండు లక్షల కు పైగా ఉన్న దుకాణాలకు ఫ్యాక్టరీలకు బిగించారని,రానున్న నెల రోజుల్లో ప్రతి ఇంటికి బిగించేందుకు సిద్ధమవుతున్న అదాని గ్రూప్ స్మార్ట్ మీటర్లు బిగించకుండా మాకొద్దు స్మార్ట్ మీటర్లు అని వ్యతిరేకించాలని తిరగబడాలని సిపిఎం పిలుపునిస్తుందని స్థానిక సిపిఎం పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, అడ్వకేట్ శ్రీనివాసమూర్తి, పట్టణ కమిటీ సభ్యులు గోపాల్ వీరితోపాటు ప్రజాసంఘాల నాయకులు శివలింగం, మధు ,హుస్సేన్, బుజ్జి లతోపాటు మరికొంతమంది పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం పట్టణ



కార్యదర్శి లక్ష్మణ్ ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, అడ్వకేట్ శ్రీనివాసమూర్తి, మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అదాని కి చెందిన సెకి సంస్థ ద్వారా కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, ప్రజల పైన విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీలు, సర్ చార్జీల పేరుతో లక్షల కోట్ల భారాలను వేయడం సరైనది కాదని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే కూటమి ప్రభుత్వానికి కూడా అవినీతిలో భాగమయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే సామాన్య, మధ్య తరగతి ప్రజలు పెరిగిన ధరలతో ఏమి కొనాలన్నా, తినాలన్నా , తినగలిగే, కొనగలిగే పరిస్థితిలో లేరు. ఇప్పుడు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు చందంగా విద్యుత్ బిల్లులను పెంచడం ద్వారా అన్ని రకాల వస్తువులు, సరుకుల ధరలు పెరిగే అవకాశం ఉందని, ఈ భారం సామాన్యుడు భరించే స్థితిలో లేరని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల పైన భారాలు వేయబోమని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ముఖ్యంగా నంద్యాల పట్టణంలో ఇప్పటికే కొన్ని గ్రూపులుగా, బ్యాచులుగా ఏర్పడి పట్టణమంతా స్మార్ట్ మీటర్ల బిగించేందుకు అదాని సంస్థ వేగంగా పావులు కదుపుతుందని అయితే దీన్ని వ్యతిరేకించి ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను బిగించొద్దు అని తెలపాలని, అవసరమైతే స్మార్ట్ మీటర్లను పగలగొట్టేందుకు సిద్ధపడాలని ప్రజలకు సిపిఎం పార్టీగా పిలుపునిస్తున్నామని అన్నారు ఇప్పటికైనా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రాకముందుకే ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై మాట్లాడిన మాటలను గుర్తుకు తెచ్చుకోవాలని లేకుంటే రాబోయే కాలంలో ప్రజలే తిరగబడేందుకు సిద్ధపడతారని హెచ్చరించారు.

# ఇంటర్ విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించండి

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 03:
జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యార్థుల పాస్ పర్సంటేజ్ పై జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ దాదాపు 140 జూనియర్ కళాశాలలో చదివే 5,861 మంది విద్యార్థులు ఈ ఏడాది త్రైమాసిక పరీక్షల్లో కేవలం 2,252 మంది విద్యార్థులకే పాస్ పర్సెంటేజ్ రావడం బాధాకరమని విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. పిల్లలకు కనీసం పాస్ మార్కులు కూడా తెప్పించలేని స్థితిలో అధ్యాపకులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించారు. 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్లో రన్నర్స్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. పిల్లలను భవిష్యత్తులో ఎలా తీర్చిదిద్దాలన్న సానుకూల దృక్పథంతో లెక్చరర్లు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక ఓరియంటేషన్ ఇచ్చి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పదవ తరగతిలో 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో 50 శాతం మార్కులకే పరిమితమవుతున్నారని... అందుకు గల కారణాలను విశ్లేషించి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. విద్యార్థులు కళాశాలలకు వచ్చేరీతిలో ఆసక్తి కల్పించేలా బోధన జరగాలన్నారు. విద్యార్థులు తక్కువ శాతంలో పాస్ మార్కులు వస్తే రాష్ట్రంలో జిల్లా ప్రగతి కుంటుపడుతోందని... ఇందుకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు ఉత్తమ విద్యా బోధన అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ప్రిన్సిపాల్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డివిఈఓ సునీత, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# మిట్నాల ఏపీ మోడల్ స్కూల్

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 03:
నంద్యాల మండలం మిట్నాల ఏపీ మోడల్ స్కూల్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ భవిష్యత్తులో ఏ కోర్సు చేయాలనుకుంటున్నారు, ఆదర్శ పాఠశాలలో ఎలాంటి విద్యాబోధన అందిస్తున్నారు, ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇస్తున్నారా తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టాయిలెట్లు బాగున్నాయా... రన్నింగ్ వాటర్ వస్తుందా తదితర విషయాలను అడిగి తెలుసుకుంటూ పరిశీలించారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం, విద్యార్థుల హాజరు సంబంధిత రికార్డులను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. మిట్నాలలో నూతనంగా నిర్మిస్తోన్న మోడల్ స్కూల్ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో తరగతి గదులతో పాటు వంటశాల, టాయిలెట్లు, పరిసర ప్రాంతాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.

## నందికొట్కూరులో జరుగు సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా

# రెండవ మహాసభలను జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు డిసెంబర్ 03:
నంద్యాల జిల్లా సిపిఎం పార్టీ 2 వ మహాసభ డిసెంబర్ 9,10 తేదీలలో నందికొట్కూరు పట్టణంలో జరుగుతున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం,పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, సీనియర్ నాయకులు ఎం. రజాక్ లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ముఖ్యుల సమావేశం పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 తేదీ సిపిఎం కార్యాలయం నుంచి కిసాన్ పార్క్ వరకు ప్రదర్శన జరుగును. అనంతరం కుసాన్ పార్కులో బహిరంగ సభ నిర్వహించబడుతుంది. అనంతరం రాయల్ ఫంక్షన్ హాల్ నందు ప్రతినిధుల మహాసభ జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కర్నూలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఏ గఫూర్ గారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ ధనలక్ష్మి హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు సమీక్షించి రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సాధించవలసిన వాటి కొరకు ఉద్యమ కార్యాచరణ రూపొందించి భవిష్యత్తులో పోరాటాలు చేయడం కోసం మహాసభ నిర్ణయం తీసుకుంటుందని వారు తెలిపారు. పాలకుల విధానాలు రోజురోజుకు ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకువ్యతిరేకంగాజిల్లాలోజనాభా రోజు రోజుకు పెరుగుతుందన్నారు పెరుగుతున్న జనాభా కనుగుణంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు.అర్హులైనవారందరికీ ఇళ్ల స్థలాలు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రుణం ఇవ్వాలని,అసంఘటితంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వారు తెలిపారు ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలను పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు.డిసెంబర్ 9వ తేదీ నందికొట్కూరు పట్టణంలో జరుగు ప్రదర్శన బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ. సురేంద్ర, ఎన్. మంజుల, షైక్ ఇస్మాయిల్, వీరన్న, నాయకులు ఏ. కిరణ్,మహమ్మద్, రవి, రమణ, గణపతి,రాజేష్,నూర్ అహమ్మద్ అంబయ్య సామేలు తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ.





ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు డిసెంబర్ 03:
నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి అయిన పి జనార్దన్ రెడ్డి బండిఆత్మకూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రాంతంలో పాల్గొనడం జరిగింది మరియు విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగినది ప్రత్యేకించి 10వ తరగతి విద్యార్థులకు వందకు వంద శాతం ఫలితాలను సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగినది మరియు పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటడం జరిగినది తదుపరి మండలంలోని భవితా సెంటర్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పాల్గొనడం జరిగినది మరియు వికలాంగుల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఆర్ యశోద ఎంఈఓ 2 జి మోహన్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులైన నూర్జహాన్ ఉపాధ్యాయులు ,సహిత విద్య ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# బాల అకాడమీ పాఠశాలలో

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం.






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 03: నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో "అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను" జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. జి.వి.రవీంద్రనాధ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ "సమాజం మరియు అభివృద్ధి యొక్క ప్రతి స్థాయిలో వికలాంగుల హక్కులు మరియు శ్రేయస్సును ప్రోత్సహించడా నికి మరియు రాజకీయ, సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక జీవితంలోని అన్ని అంశాలలో వికలాంగుల పరిస్థితి పై అవగాహన పెంచడానికి డబ్ల్యూహెచ్వో ప్రతి సంవత్సవం ఈరోజున అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను జరుపుకొంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాధ్, ప్రిన్సిపల్ మాధవీలత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు పంట నమోదు చేసుకోవాలి.

## -మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 03:
రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట బీమా వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని సీతారామపురం, నందిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాల్లో రబీకి సంబంధించి పంట నమోదు కార్యక్రమం చేస్తున్నామని, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని, కలిసి వేసిన పంటలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట బీమా వర్తిస్తుందని,పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ, ప్రభుత్వం రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్న, ఈ పంట తప్పనిసరి అన్నారు. కౌలు కార్డు తీసుకున్న రైతులకు వారి పేరు మీదనే పంట నమోదు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు ఉంటే సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని,కలిసి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రబీలో వేసిన వరి పంటకు డిసెంబర్ 31 వ తేదీలోగా పంట బీమా చేయించుకోవాలని, అదేవిధంగా జొన్న ,మినుము పంటలకు డిసెంబర్ 15 వ తేదీలోగా పంట బీమా చేయించుకోవాలని, కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను వర్షానికి ముందు కోయరాదని, అదేవిధంగా కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిసినట్లయితే గింజ మొలకెత్తకుండా, ఉండటానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని వరి పనలపై పడే విధంగా పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం రబీలో రైతు సేవా కేంద్ర సిబ్బంది చేస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

గాజులపల్లె వెటర్నరీ డాక్టర్ శివానంద్ మాట్లాడుతూ.. వాతావరణం అనుకూలంగా లేనందున జీవాలు వర్షానికి తడవకుండా చూసుకోవాలనన్నారు. బ్రూసెల్ల వ్యాక్సినేషన్ ప్రోగ్రాం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీకాంత్ , రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు సాగునీటి సంఘాల ఎన్నికల వాయిదా



అమరావతి, డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
తుపాను, భారీ వర్షాల కారణంగా ఏపీలో ఈనెల 5న జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాయిదాపై కలెక్టర్లకు సమాచారం పంపారు. తదుపరి నోటిఫికేషన్ జారీ తేదీని త్వరలో వెల్లడిస్తామని స్పష్టం చేశారు.
సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలకు ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 6,149 సాగునీటి సంఘాలు , 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 53 ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఓటరు జాబితాల రూపకల్పన, చేపట్టాల్సిన ప్రక్రియకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే ఫెయింజల్ తుపాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో ప్రభుత్వం వాయిదా నిర్ణయం తీసుకుంది.

# స్టెల్లా షిప్ సీజ్ చేశాం : విచారణ జరుపుతున్నాం -కాకినాడ కలెక్టర్

కాకినాడ , డిసెంబర్3ఆంధ్ర ప్రగతి:
కాకినాడ పోర్టులో ఉన్న స్టెల్లా షిప్‌లోకి బియ్యం ఎలా వచ్చిందనే విషయాన్ని త్వరలో తెలుసుకుంటామని ఆ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అన్నారు. కలెక్టరేట్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, షిప్ లో ఉన్నవి 40 శాతం రేషన్ బియ్యమేనని ఆయన స్పష్టం చేశారు.. ప్రభుత్వం సీజ్ చేసి,ఆ తర్వాత విడుదల చేసిన ఆ రేషన్ బియ్యం షిప్ లోకి తిరిగి ఎలా చేరాయనే దానిపై దర్యాప్తు చేపట్టామని చెప్పారు. గోదాం నుంచి షిప్ వరకూ రేషన్ బియ్యం ఎలా అక్రమ రవాణా అయిందో తెలుసుకుంటామన్నారు. ఇందులోని బియ్యం మొత్తం పేదల బియ్యమేనా అనే కోణంలోనూ విచారణ జరుపుతామన్నారు. దీనిపై ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ బృందంలో రెవెన్యూ, పోలీసు, పౌరసరఫరాల శాఖ, కస్టమ్స్, పోర్టు అథారిటీ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ప్రతి లోడ్ ను పరిశీలించి బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయో విచారిస్తామని చెప్పారు. తనిఖీలకు విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. అక్రమ బియ్యం రవాణ పై ఎవరైనా 7993332244 నంబర్ కు ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వవచ్చని తెలిపారు.

